# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు





తల్లాడ: పండ్ల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న సండ్ర , సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రకు స్వాగతం పలుకుతున్న మహిళలు, కల్లూరు: ఓటు అభ్యర్థిస్తున్న సండ్ర

- కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు
- తల్లాడ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

తల్లాడ, నవంబర్13: కాంగ్రెస్ పార్టీ చెప్పే ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం తల్లాడ మెయిన్‌రోడ్డులో షాపు టూ షాపు ప్రచారంలో భాగంగా సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య ప్రతి షాపు, గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి మూడుసార్లు ఆదరించి గెలిపించారని, ఒక కార్యకర్తలాగా పనిచేసి నియోజకవర్గానికి రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. మీ కుటుంబ సభ్యుడిగా, నిత్యం మీతోనే ప్రజల మధ్యనే ఉన్నానని, ఎన్నికలప్పుడు మాత్రమే కనబడే వ్యక్తి నేను కాదన్నారు. కొంతమంది ఎన్నికలప్పుడు పదవి వ్యామోహంతో తిరుగుతుంటారని, మీరే ఆలోచించాలని, అందుబాటులో ఉండి మీ అందరి కుటుంబసభ్యునిగా ఉండే వ్యక్తి నేనన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో వంద శాతం దళితబంధు ఇచ్చే బాధ్యత నాదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల, పట్టణ అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకట్‌లాల్, గుండ్ల నాగ య్య, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ తూము వీరభద్రరావు, సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఓబుల సీతరామిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు జీవీఆర్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ యూసూఫ్, నాయకులు దూపాటి నరేశ్ రాజు, గుండ్ల వెంకటి, ముత్తారెడ్డి, బద్దం కోటిరెడ్డి, నాయుడు శ్రీనివాసరావు, దిరిశాల దాసురావు, ఎండీ బాబు, శీలం శ్రీనివాసరెడ్డి, కాంపాటి శశికుమారి, పమ్మి కృష్ణారావు, జొన్నలగడ్డ కిరణ్‌బాబు, వరపర్ల ఉద య్, వనిగండ్ల అశోక్, నున్నా తిరుమలరావు, ఎక్కిరాల సుదర్శన్, ఇస్నేపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



కల్లూరు: కోరుకొండిలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

**ప్రతి లబ్ధిదారుడి గుండెల్లో కేసీఆర్**

కల్లూరు, నవంబర్13: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రతి లబ్ధిదారుడి గుండెల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని, లబ్ధిదారులే ప్రచారకులుగా మారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకొస్తారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం కల్లూరులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

మండల పర్యటనలో భాగంగా శాంతినగర్, పెద్దకోరుకొండి గ్రామాలకు చెందిన 50 కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు సండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెనుబల్లి మండలం నుంచి చేరిక**

పెనుబల్లి, నవంబర్13: మండలంలోని లింగగూడెం, వీఎం బంజర సోమ్లానాయక్‌తండా, కొండ్రుపాడు గ్రామాలకు చెందిన పలు పార్టీల పలుకుటుంబాలు ఎమ్మెల్యే సండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో లింగగూడెంలో వడ్లముడి కృష్ణయ్య, ఏటుకూరి అప్పారావు, సత్యనారాయణ, గల్లా సురేశ్, వీఎం బంజరలో భూక్యా ప్రసాద్, వంగా గిరిజాపతి, పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఏఎంసీ మాజీచైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, నాయకులు లక్కినేని వినీల్, మందడపు అశోక్‌కుమార్, కోటగిరి సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పెనుబల్లి: వీఎంబంజర, సోమ్లానాయక్‌తండాలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సండ్ర

## బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ



బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బండ పార్థసారథిరెడ్డి

వేంసూరు, నవంబర్13: మండలంలోని మర్లపాడు గ్రామంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని సోమవారం రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు భారీ మెజార్టీ అందించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్ఠిగా పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. నిరంతరం ప్రజలలో ఉండే ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య లాంటి వ్యక్తులు మరొకరు దొకరని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల వెంకటరెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, సీడీసీ డైరెక్టర్ పుచ్చకాయల శంకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై ఫిర్యాదులుంటే తెలపండి

సత్తుపల్లి, నవంబర్13: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉంటే తనకు తెలపాలని నియోజకవర్గ సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సత్యంద్రసింగ్ తెలిపారు. సోమవారం ఆయన పెనుబల్లిలో మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఉన్నట్లైతే వాటిని స్వీకరించేందుకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానన్నారు. 9398559986 ఫోన్ నెంబర్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చుని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదల్చిన వారు స్వయంగా కానీ, ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

పెనుబల్లి, నవంబర్13: పెనుబల్లి బీసీ కాలనీకి చెందిన వ్యక్తి మృతిచెందడంతో కూతురు తలకొరివి పెట్టిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. పెనుబల్లికి చెందిన భూక్యా శ్రీను ఏపీలోని కడియంలో పనులు నిమిత్తం వెళ్లి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ తేజావత్ తావునాయక్ స్థానికులతో కడియం వెళ్లి శ్రీను మృతదేహాన్ని పెనుబల్లికి తీసుకువచ్చారు. మృతుడికి కుమారుడు లేకపోవడంతో ఇద్దరు కుమార్తెలు ఉండటంతో పెద్దకుమార్తె కృష్ణవేణి తండ్రికి తలకొరివి పెట్టింది.

## సత్తుపల్లిలో దీపావళి సంబురాలు



దీపాలు వెలిగిస్తున్న మహిళలు

సత్తుపల్లి, నవంబర్13: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో దీపావళి సంబురాలు నిర్వహించారు. మహిళలు తమ గృహాలను అందంగా తీర్చిదిద్ది ప్రమిదలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పటాకులు పేల్చి సంబురాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరి ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, రఫీ, అంకంరాజు, చల్లగుండ్ల కృష్ణయ్య, మట్టా ప్రసాద్, రమేశ్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఆరు నామినేషన్ల తిరస్కరణ

సత్తుపల్లిటౌన్, నవంబర్13: సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికకు 31 మంది నామినేసన్లను సమర్పించగా సోమవారం పరిశీలన అనంతరం ఆరు నామినేషన్లను రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి తిరస్కరించారు. కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేసిన మట్టా దయానంద్ విజయ్‌కుమార్ నామినేషన్‌లో ఎస్సీ కుల ధ్రువీకరణపత్రం సమర్పించకపోవడంతో ఆయన నామినేషన్‌ను తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి తెలిపారు. మట్టా వేసిన రెండు నామినేషన్లు, బీజేపీ అభ్యర్థిగా నంబూరి శిరీష, మరో ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. ప్రస్తుతం 25 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

# సండ్ర గెలుపు కోసం కుటుంబ సభ్యుల ప్రచారం





సత్తుపల్లి: ఓట్లు అభ్యర్థిస్తున్న సండ్ర సతీమణి మహాలక్ష్మి, వేంసూరు: ప్రచారం చేస్తున్న సండ్ర కుమారులు భార్గవ్, తేజ, తల్లాడ: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి, నవంబర్13: సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను మరోసారి గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని సండ్ర సతీమణి మహాలక్ష్మి అన్నారు. ఆది, సోమవారాల్లో ఆమె పట్టణంలోని విరాట్‌నగర్, పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సత్తుపల్లి పట్టణం, గ్రామాలు అభివృద్ధి చెందాయంటే సండ్ర వెంకటవీరయ్య కృషియే కారణమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్తున్న ఘనత ఎమ్మెల్యే సండ్రకు దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, కౌన్సిలర్లు షేక్ చాంద్‌పాషా, రఘు, గఫార్, నర్సింహారావు పాల్గొన్నారు.

**పల్లెవాడలో సండ్ర కుమారుల ప్రచారం**

వేంసూరు, నవంబర్13: మండలంలోని పల్లెవాడు గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ ఆయన కుమారులు సండ్ర భార్గవ్, తేజ గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకటవీరయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ రావూరి రమాదేవి, యలమంచిలి వెంకటేశ్వరరావు, బొంతు రామారావు, రత్నకుమార్, జ్ఞానమలేశ్వరరావు, రాములు, నరేశ్, వెంకటరమణ, టైలర్ వెంకటేశ్వరరావు, రవి, రాము, సత్తిపండు, కే.వెంకటేశ్వరరావు, విజయ్, విశ్వనాథం, శివ, గోపి, రవీంద్ర పాల్గొన్నారు.

**పెనుబల్లిలో..**

పెనుబల్లి, నవంబర్13: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ మండలంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకటవీరయ్య అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**పినపాక, రెడ్డిగూడెం గ్రామాల్లో..**

తల్లాడ, నవంబర్13: మండలంలోని పినపాక, రెడ్డిగూడెంతో పాటు, పలుగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కాంపాటి జమలయ్య, నాయకులు ఎక్కిరాల సుదర్శన్, సంఘసాని శ్రీను, మేడి పెద్దబ్బాయి, ఆదూరి వెంకటేశ్వర్లు, ఇస్నేపల్లి వీరయ్య, కాంపల్లి వంశీ, ఎం రవి తదితరులు పాల్గొన్నారు.